

చీఫ్ ఎడిటర్: దొండ్లవారు భవ్య (జర్నలిస్ట్)

గ్లోబల్ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

RNI.No:-APTEL/26/A2902

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

"అతికొద్ది కాలంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన"
"గ్లోబల్ వార్త" జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
అన్నమయ్య జిల్లాలోని నియోజకవర్గాల్లో
రాయచోటి,
రాజంపేట, రైల్వేకోడూరు,
మదనపల్లి, పీలేరు,
తంబళ్ళపల్లి, పుంగనూరు
విలేకరులు కావలెను
వివరాలకు కింద ఉన్న ఫోన్ నెంబర్‌ను సంప్రదించండి.
ఫోన్ నెంబర్స్ - 7093627232, 9392480345, 08562-461571
MAIL ID : globalvarthaindia@gmail.com

సంపుటి 1 | సంచిక 67 | 08 -11-2026 | ఆదివారం | పేజీలు -4 | వెల-రూ. 5



జగన్ సొంత ఇలాకాలో వైసీపీకి షాక్

పులివెందుల, మైదుకూరు జడ్పీటీసీలు టీడీపీ కైవసం

గ్లోబల్‌వార్త - కడప : కడప జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఏకంగా మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత ఇలాకాలో కూటమి అభ్యర్థులు విజయదుందుభి మోగించారు. పులివెందుల, మైదుకూరు జడ్పీటీసీలను టీడీపీ కైవసం చేసుకుంది. పులివెందులలో 1,463 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి భారతి విజయం సాధించగా.. మైదుకూరులో 18,903 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి కృష్ణకిషోర్ గెలుపొందారు.

పులివెందుల నియోజకవర్గంలో మొత్తం 65 ఎంపీటీసీ స్థానాల్లో 64 స్థానాలను కూటమి కైవసం చేసుకుంది. వేంపల్లి మండలం రెడ్డిపల్లి ఎంపీటీసీకి మాత్రమే ఎన్నిక జరిగింది. అలిరెడ్డిపల్లిలో కూడా 29 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గెలుపొందారు. అటు.. బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి ఓబులమ్మ ఘన విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థిపై 8391 ఓట్ల భారీ మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గెలుపొందారు.

కుప్పం నియోజకవర్గంలో బోణీ కొట్టని వైసీపీ


చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో వైసీపీ ఖాతా తెరవలేకపోయింది. ఎంపీటీసీ ఫలితాల్లో టీడీపీ అభ్యర్థులు దూసుకుపోతున్నారు. రామకుప్పం మండలం మనేంద్రం ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థి 712 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కుప్పం మండలం నడుమూరు టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి 1166 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. శాంతిపురం మండలం సి.బండపల్లి టీడీపీ అభ్యర్థి 718 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా.. మొరసనపల్లి టీడీపీ అభ్యర్థి 494 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.



గ్లోబల్ వార్త - తిరుపతి జిల్లా : తిరుపతి జిల్లాలోని ఇల్లెత్తూరు ఎంపీటీసీ కౌంటింగ్ వద్ద మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత ఆర్కే రోజా హంగామా సృష్టించారు. ఈ కౌంటింగ్ కేంద్రం వద్ద ఆమె నిరసన తెలిపారు. రీకౌంటింగ్‌తో ఇల్లెత్తూరు ఎంపీటీసీ ఎన్నికల ఫలితం తారుమారైన విషయం తెలిసిందే. తొలుత 10 ఓట్ల మెజారిటీతో వైసీపీ అభ్యర్థి దేవి విజయం సాధించారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయప్రద రీకౌంటింగ్ కోరారు. రీకౌంటింగ్‌లో 3 ఓట్ల ఆధిక్యంతో టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. ఫలితం మారడంపై వైసీపీ అభ్యర్థి దేవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ నేతలు, కార్యకర్తలు ఆరోపించారు. తమ ఓట్లను టీడీపీ ఖాతాలో కలిపి లెక్కించారంటూ దేవి ఆరోపించారు. మరోసారి రీకౌంటింగ్ నిర్వహించాలని వైసీపీ శ్రేణులు డిమాండ్ చేశాయి. రీకౌంటింగ్‌కు అధికారులు అంగీకరించడం లేదని వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కౌంటింగ్ కేంద్రం వద్ద రోజా ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఈ నేపథ్యంలోనే రోజా రెచ్చిపోయి పోలీసులను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఆ ప్రాంతంలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. వెంటనే రోజాను జీపు ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించినట్లు సమాచారం.

చీకటిపై వెలుగు, చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి

గవర్నర్ అబ్దుల్ నజీర్



గ్లోబల్ వార్త - అమరావతి


దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏపీ ప్రజలకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి దివ్య కాంతులు అందరికీ శాంతి, శ్రేయస్సు, ఆనందాన్ని తెస్తాయన్నారు. దీపావళి వెలుగులు చీకటి ఆలోచనలను నాశనం చేసి ఒకరికొకరు సహాయం చేసుకునే శక్తిని ఇస్తాయన్నారు. 'ఈ ఆనందకరమైన దీపావళి పండుగ పర్వదిన సంద ర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. దీపావళి దివ్య కాంతులు అందరికీ శాంతి, శ్రేయస్సు, ఆనందాన్ని తెస్తాయి. దీపావళి పండుగ చీకటిపై కాంతి, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి సంకేతంగా నిలు స్తుంది. దీపావళి వెలుగులు చీకటి ఆలోచనలను నాశనం చేసి, సమాజంలోని చెడును నిర్మూలిస్తూ, ఒకరి కొకరు సహాయం చేసుకునే శక్తిని ఇంకా ఉత్సాహాన్ని ఇస్తాయి. ఇలాంటి పండుగలు శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం, మత సామ రస్యంతో నిండిన సమాజాన్ని నిర్మించడానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయి' అని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.



గ్లోబల్ వార్త - న్యూఢిల్లీ :

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అధికార బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ వల్ల పన్నెండేళ్లుగా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థ ల పనితీరుకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆరోపిం చారు. ఆ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలకు సమాన అవకాశాలు లభించడం లేదన్నారు. ఈ నెల 10న తన ఆత్మ కథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్త కాన్ని ఆవిష్కరించనున్న సందర్భంగా ఓ ఆంగ్ల దిన పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చారామె. ఈ సంద ర్భంగా ఎన్నికల సంఘం, ప్రముఖ మీడియా సంస్థలపై పట్టు సాధించడం తప్ప.. ఆ పార్టీ చేసిందేమీ లేదని వ్యాఖ్యానించారు. 'ఓటు చోరీ అంశం సహా చాలా విషయాల్లో ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతోంది. దేశానికి జరిగిన నష్టాన్ని వారు గుర్తిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న ప్పటికీ కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా పోరాడు తున్నారు. ప్రతిపక్ష పార్టీలతో కలిసి మేం పని చేస్తున్నాం. పార్టీ విజయావకాశాలు రోజు రోజు కూ మెరుగవుతున్నాయి' అని ఆశాభావం వ్యక్తం చేశారు సోనియా. ఇక అత్యవసర పరి స్థితిపై ఆమె స్పందిస్తూ.. నాటి పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఇందిరాగాంధీ స్వయంగా 1977లో ఎన్నికలకు వెళ్లారని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ఉల్లంఘనలపై ఆమె తర్వాత బహిరంగంగా విచారం వ్యక్తం చేసి క్షమాపణలు చెప్పారని పేర్కొన్నారు. సోనియా వ్యాఖ్యలపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ స్పందించారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని అణచివేసిన విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచు కోవాలని హితవు పలికారు. మరోవైపు.. బీజేపీ నేతలు కూడా ఆమె వ్యాఖ్యలను ఖండించారు.

ఏపీ పెట్టుబడులకు గ్లోబల్ వేదిక.. విశాఖ సీఐఐ సమ్మిట్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్



గ్లోబల్ వార్త - అమరావతి : విశాఖటలో జరగనున్న సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026 ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సమ్మిట్‌లో చర్చించే అంశాలు, డిక్లరేషన్లపై సీఐఐ ప్రతినిధులు, అధికారులతో సీఎం రివ్యూ చేపట్టారు. విశాఖ సమ్మిట్ ద్వారా రాష్ట్రంలో అనేక రంగాల్లో పెట్టు బడులకు ఉన్న అవకాశాలను విశ్వవ్యాప్తం చేయాలన్నారు. విధాన రూపకర్తలు, పెట్టుబడి దారు లు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానిస్తూ... చర్చలను వ్యాపార, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా తీసుకువెళ్లాలని సూచించారు. ప్రపంచ మార్కెట్ల తో రాష్ట్ర పరిశ్రమలను అనుసంధానిం చడం, ఎంఎస్ఎంఈలకు కొత్త వ్యాపార పరిచయాలు కల్పించడం ప్రధాన లక్ష్యం కావాలన్నారు.

సాంకేతిక సహకారాన్ని విస్తరించడం, యువత నైపుణ్యాలకు అంతర్జాతీయ అవకాశా లను పరిచయం చేయడం వంటి అంశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం పెంచేలా సదస్సు నిర్వహించాలని సీఎం వెల్లడించారు. ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక రాయితీల చెల్లింపు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి విధానాలు ప్రపంచ వ్యాప్తం కావాలన్నారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, సెమికండక్టర్ వంటి రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అత్యుత్తమ పాలసీలు, సమర్థులైన నిపుణులు, మౌలిక సదు పాయాలు, నాలెడ్జ్, బలమైన నాయకత్వం వంటి అనుకూలతలు ఉన్న రాష్ట్రం ఏపీ అని చెప్పు కొచ్చారు. ఏపీలో పెట్టుబడి సురక్షితం, సులభ తరం అనే విషయం పారిశ్రామికవేత్తలకు తెలి యా లన్నారు. ఈ సమీక్షకు ప్రభుత్వ అధికా రులు, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, ఇతర సీఐఐ ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపం చ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రా మిక దిగ్గజాలు, అంతర్జాతీయ సంస్థల ప్రము ఖులు, సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి విశాఖ సదస్సు తీసుకురానుంది. ఈ సదస్సుకు 40 మందికి పైగా అంతర్జాతీయ వక్తల భాగస్వామ్యం ఉండ నుంది. 350 మంది విదేశీ

తరువాయి 2లో



విశాఖలో విషాదం.. సముద్రంలో ఇద్దరి గల్లంతు

గ్లోబల్ వానకత - విశాఖపట్నం విశాఖపట్నంలోని గోకుల్ పార్క్ బీచ్ వద్ద తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సముద్రంలో స్నానానికి దిగిన ఇద్దరు స్నేహితులు ఒక్కసారిగా ఎగిసిపడిన కెరటాల ధాటికి సముద్రంలో కొట్టుకుపోయారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పరవాడ ప్రాంతం నుంచి వచ్చిన ముగ్గురు యువతులు, ఇద్దరు యువకులు కలిసి గోకుల్ పార్క్ బీచ్‌కు వెళ్లారు. సరదాగా సముద్రంలో స్నానానికి దిగిన సమయంలో భారీ కెరటాలు ఐదుగురిని సముద్రంలోకి లాగేశాయి. వారు ప్రమాదంలో చిక్కుకున్న విషయాన్ని గమనించిన లైఫ్ గార్డులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. వెంటనే రంగంలోకి దిగిన లైఫ్ గార్డులు ముగ్గురిని సురక్షితంగా రక్షించారు. అయితే మరో ఇద్దరు సముద్రంలో గల్లంతయ్యారు. వారి ఆచూకీ కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనతో బీచ్ వద్ద ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. సముద్రంలో కెరటాల ఉధృతి ఎక్కువగా ఉన్న సమయంలో పర్యాటకులు నీటిలోకి వెళ్లవద్దని అధికారులు సూచించారు.




అత్యవసర వైద్యం పేరుతో ఫ్లాట్‌కు రప్పించి డాక్టర్‌ను చితకబాది దోపిడీ చేసిన కేసు కొత్త మలుపు తీసుకుంది. తనపై నటులు అతుల్య చంద్ర, బిబిన్ పెరుంబిలి దాడిచేసి రూ.3.5 లక్షల విలువైన వస్తువులు లాక్కున్నా రని ఫిర్యాదు చేసిన డాక్టర్ ఫోన్‌ను పోలీసులు పరిశీలించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. అతడి ఫోన్‌లో 10 మందికి పైగా మహిళలకు సంబంధించిన వీడియోలు లభించినట్లు సమాచారం. వారిలో అతడి వద్దకు వైద్యం కోసం వచ్చిన మహిళలు, వారి బంధువులేనని పోలీసులు అనుమాని స్తున్నారు. మత్తుమందు ఇచ్చి వారిపై లైంగిక దాడులకు పాల్పడి ఉండొ చ్చన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో బాధితురాలిగా పేర్కొం టున్న నటి బంధువు ఇచ్చిన ఫిర్యాదుతో ఆ వైద్యుడిపై అత్యాచారం కేసు నమోదైంది. తనకు మద్యం, మత్తు మందులు ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేసిన తర్వాత లైంగిక దాడికి పాల్పడ్డాడని ఇన్ఫోపార్క్ పోలీస్ స్టేషన్‌లో ఆమె అంతకుముందే ఫిర్యాదు చేశారు. తాజాగా వెలుగులోకి వచ్చిన వీడియోలు ఈ కేసును మరో మలుపు తిప్పాయి. వైద్యుడి ఫోన్‌లో లభించిన వీడియోల్లోని మహిళల వివరాలను గుర్తించడంతో పాటు, వారిపై లైంగిక నేరాలు జరిగాయా? అనే అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు. మద్యం మాత్రమే కాకుండా సైకోట్రోపిక్ అనే మందులు కూడా ఇచ్చి మహిళలను స్పృహ లేకుండా చేసి అతను లైంగిక దాడులకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. కాగా.. పోలీసులు శుక్రవారం డాక్టర్ నివాసంలో సోదాలు నిర్వహించారు. అత్యాచారం కేసు నమోదైనప్పటి నుంచి అతడు పరారీలో ఉన్నాడని వెల్లడించారు. ముందస్తు బెయిల్ కోసం కేరళ హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఫోన్‌లో లభించిన డేటా ఆధారంగా మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. కాగా.. ఈనెల 2న కొచ్చిలోని ఓ ఫ్లాట్‌లో తనపై దాడి చేసి రూ.3 లక్షల విలువైన తన రెండు మొబైల్ ఫోన్లతో పాటు ఇతర వస్తువులను దోచుకున్నారని డాక్టర్ చేసిన ఫిర్యాదుపై నటి అతుల్య చంద్ర, నటుడు-నిర్మాత బిబిన్ పెరుంబిలితో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

E20 పెట్రోల్‌పై మోదీ సమాధానం చెప్పాల్సిందే: రాహుల్ గాంధీ


గ్లోబల్ వార్త - న్యూఢిల్లీ: E20 పెట్రోల్ వ్యవహారం ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. ఇ20 పెట్రోల్‌లో 20 శాతానికి మించి ఇథనాల్ ఉందని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించడంతో వివాదం మొదలైంది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందిం చారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీకి పలు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంగా పెట్రోల్‌లో పరిమితికి మించి ఇథనాల్ కలుపుతున్నారంటూ కేంద్రంపై ఎంపీ రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్‌లో 20 శాతం మాత్రమే ఇథనాల్ ఉందని కేంద్రం చెబుతుండగా.. వాస్తవంగా అంతకంటే ఎక్కువ మోతాదులో కలుపు తున్నట్లు ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వం ఏడు జిల్లాల నుంచి సేకరిం చిన పెట్రోల్ నమూనాలను గుర్తింపు పొందిన ప్రయోగశాలలో పరీక్షిం చగా.. ఈ విషయం బయటపడిందని తెలిపారు. మొత్తం 14 నమూనాలకు గానూ 11 నమూనాల్లో 20 శాతానికి మించి ఇథనాల్ ఉన్నట్లు తేలిందని రాహుల్ వెల్లడించారు. ఈ పరీక్షల్లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) పెట్రోల్‌లో 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీ)లో 30.5 శాతానికి మించి ఉన్నట్లు వెల్లడైందన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌తో పాటు ప్రైవేటు సంస్థలైన నయారా, షెల్ కంపెనీల పెట్రోల్ నమూనాల్లోనూ నిర్దేశిత 20 శాతం పరిమితికి మించి ఇథనాల్ ఉందని రాహుల్ ఆరోపిం చారు. ఆయా కంపెనీల సొంత ప్రయోగశాలలు మాత్రం దీనిని వెల్లడించ లేదని విమర్శించారు. పెట్రోల్‌లో అధిక మోతాదులో ఇథనాల్ కలపడం వల్ల వాహనదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆగ్రహించారు. దీని వల్ల వాహనాల మైలేజీ తగ్గడంతో పాటు తరచూ మరమ్మతులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అధిక ధర చెల్లించి పెట్రోల్ కొనుగోలు చేస్తున్న ప్రజలకు నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ బంకుల్లో విక్రయిస్తున్న ఇంధనంలో ఎంత శాతం ఇథనాల్ ఉందో తెలిపే సమాచార వ్యవస్థ కూడా అందుబాటులో లేదని మండిపడ్డారు. దీంతో వాహనదారులకు తాము ఎలాంటి ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నామో తెలుసుకునే అవకాశం లేకుండా పోతోందని



విమర్శించారు.

పెట్రోల్‌లో వాస్తవంగా ఎంత శాతం ఇథనాల్ కలుపుతున్నారో దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. నిర్దేశిత 20 శాతం పరిమితిని మించి కలుపుతున్న కంపెనీలపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిజంగా ఎవరికి ప్రయోజనం కలుగుతోందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాగా, కర్ణాటక ప్రభుత్వం నిర్వహించిన పెట్రోల్ నమూనాల పరీక్షల ఫలితాలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ చేసిన ఈ పోస్టు రాజకీయంగా చర్చనీయాంశమైంది.



బియ్యం వ్యాపారుల ఆగడాలను అరికట్టాలి

అధిక ధరలతో ప్రజలను దోపిడి చేస్తున్న బియ్యం వ్యాపారులు...
ప్రభుత్వ ఆదేశాలను పక్కన పెట్టి వెయ్యి రూ. అధిక రేటుకు అమ్మకాలు..
పట్టించుకోనీ పౌర సరఫరా శాఖ అధికారులు...
చర్యలు తీసుకోవాలని డీఆర్వోను కలిసిన నాయకులు...
ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం.ఓబులేసు యాదవ్

గ్లోబల్ వార్త – కడప : శనివారం కలెక్టరేట్ లో డీఆర్వో గారినీ కలిసి వినతిపత్రం ఇచ్చి బియ్యం వ్యాపారుల దోపిడీనీ వివరించారు. ఈ సందర్భంగా డి. యం.ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ కడప జిల్లాలో గత నెల క్రితం 25 కేజీల బియ్యం ప్యాకెట్ 1400 రూపాయలు ఉంటే నేడు 2500 రూపాయల నుండి 3500 రూపాయలకు బియ్యం వ్యాపారులు రైస్ మిల్స్ అమ్ముతున్నాయి అన్నారు.సామాన్య ప్రజలు స్కూల్స్ ఫీజులు హాస్పిటల్ ఖర్చులకే తమ ఆదాయం సరిపోతుంటే ఇప్పుడు బియ్యం పేరుతో సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని, తినే తిండి దగ్గర బియ్యం వ్యాపారులు తమ ధన దాహానికి అడ్డు లేకుండా పోయింది అన్నారు.కడప నగరం లో ఇక్బాల్ రైస్, బిఎన్ఆర్,క్వాలిటీ రైస్ శ్రీ విష్ణు, లక్ష్మి నరసింహ, ప్రొద్దటూరు స్వామి అయ్యప్ప , దువ్వూరు లో తిరుమల రైస్, వేంపల్లి చోడేశ్వరి రైస్,జమ్మల మడుగు అన్నపూర్ణ మోదరన్ రైస్ మిల్ ఇలా జిల్లాలోని ప్రతి పట్టణం లో కూడా 10కి పైగా రైస్ ట్రేడర్స్, మిల్ ఓనర్స్ ప్రభుత్వ నిబందనలు పక్కన పెట్టి అక్రమంగా కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం చేస్తున్నారు అన్నారు.దీనికి తోడు ప్రభుత్వం ఇచ్చే చౌక బియ్యం (స్టోర్ బియ్యం) కల్తీ చేసి అమ్ము తున్నారనేది బహిరంగ రహస్యం. పౌర సరఫరాల శాఖ మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా స్థానికి తహసీల్దార్ లు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనీ,దీని వలన సామాన్య ప్రజల పైన పెను భారం పడుతుందన్నారు.జిల్లాలో చాలా గోడౌన్ లల్లో అక్రమంగా నిల్వ చేసుకొని రేట్లు పెంచుకుంటూ బియ్యం లేవంటూ ప్రజల నుండి వందల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు అన్నారు.దయచేసి ఈ బియ్యం మాఫియా పైన జిల్లా అధికారులుగా కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమార్కుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, జనతాదళ్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వైయం ప్రతాప్ రెడ్డి, బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు తిప్పిరెడ్డిపల్లి నాగేశ్వరరావు, ఏపీ షెడ్యూల్ క్యాస్ట్ హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గున్న జయరాం, ఎస్వీ రమణ, జెసిఐపి నగర కార్యదర్శి ఎరుకల మల్లయ్య, బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మధుసూదనాచారి, నాయకులు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

ఒడిలో పసిబిడ్డ..
ప్రజల ఆశీర్వాదంతో ఎంపీటీసీ పీఠం!

నాలుగు నెలల బిడ్డను ఎత్తుకుని ప్రచారం..
22 ఏళ్లకే ఎంపీటీసీగా బోయ అనంతమ్మ!
మునగాలలో 357 ఓట్ల మెజారిటీతో ఘన విజయం
యువ అభ్యర్థికి పట్టం కట్టిన గ్రామ ఓటర్లు



గ్లోబల్ వార్త – కర్నూలు: ఎన్నికల బరిలో యువత తమ సత్తా చాటుతోంది. కుటుంబ బాధ్యతలు, మాతృత్వంతో పాటు ప్రజాసేవ లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగిన 22 ఏళ్ల యువతి బోయ అనంతమ్మ విజయం సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. నాలుగు నెలల పసికందును ఎత్తుకుని ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమెకు మునగాల గ్రామ ప్రజలు మద్దతు పలికారు. కర్నూలు మండలం మునగాల గ్రామం నుంచి ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన అనంతమ్మ 357 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. చిన్న వయసులోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అనంతమ్మ, ఒకవైపు పసిబిడ్డను చూసుకుంటూనే మరోవైపు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తన బిడ్డను ఎత్తుకుని గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. తనను ఆదరించి ఆశీర్వదించాలని ప్రజలను కోరుతూ ప్రచారం సాగించారు. నాలుగు నెలల చిన్నారిని ఎత్తుకుని ఆమె నిర్వహించిన ప్రచారం గ్రామంలో ప్రత్యేకంగా చర్చనీయాంశమైంది. చివరకు ఓట్ల లెక్కింపులో 357 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించి ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. తన విజయంపై బోయ అనంతమ్మ ఆనందం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన మునగాల గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. 22 ఏళ్ల వయసులోనే ప్రజాప్రతినిధిగా ఎన్నికైన బోయ అనంతమ్మ విజయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

లింగాలలో కూటమి జయకేతనం

లింగాల జడ్పీటీసీగా కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళాదేవి ఘన విజయం!



గ్లోబల్ వార్త – పులివెందుల: కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ పరిధిలోని లింగాల మండల జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళాదేవి ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్సీపీ అభ్యర్థి పెద్దమల్లు శ్రీదేవిపై 1,568 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించి జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో సరళాదేవికి ఓటర్లు పట్టం కట్టడంతో కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కూటమి నాయకులు, కార్యకర్తలు విజయోత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. లింగాల మండలంలో కూటమి అభ్యర్థికి లభించిన ఈ విజయంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. 1,568 ఓట్ల మెజా రిటీతో సాధించిన విజయాన్ని కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతించారు. జడ్పీటీసీగా విజయం సాధించిన యమ్మనూరు సరళాదేవికి పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

ఏపీ పెట్టుబడులకు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులు, ఆ900 మంది భారతీయ ప్రతినిధులు హాజరుకానున్నారు. మొత్తంగా సుమారు 1,250 మంది దేశ, విదేశీ ప్రతినిధుల భాగస్వామ్యంతో సదస్సు జరగనుంది. వ్యాపార సంస్థల మధ్య భాగస్వామ్యాలను పెంపొందించేందుకు 400 బిజినెస్ టు బిజినెస్ (బీ టు బీ) సమావేశాలు జరగనున్నాయి. ప్రభుత్వాలతో పరిశ్రమల సంప్రదింపులకు బిజినెస్ టు గవర్నమెంట్ (బీ టు జీ) సమావేశాలు నిర్వహించనున్నారు. సింగపూర్ నేపాల్, కంబోడియా, మయన్మార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కెనడా, స్లోవాక్ రిపబ్లిక్, మారిషస్, మొజాంబిక్, ఈజిప్ట్, అల్జీరియా, టాంజానియా, గ్వాటెమాలా వంటి పలు దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు హాజరుకానున్నారు.
రెండు రోజులపాటు జరగనున్న సదస్సుకు వివిధ దేశాల రాయబారులు, ప్రపంచ ఆహార కార్యక్రమం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమానికి చెందిన ప్రతినిధులు హాజరుకానున్నారు. రెండు రోజుల సదస్సులో 6 అంశాలపై ప్రధాన చర్చలు జరగనున్నాయి.

హీరో సూర్య,జగనన్న కుటుంబాల మధ్య ఎంతో బలమైన బంధం

గ్లోబల్ వార్త – చెన్నయ్: తమిళ స్టార్ హీరో సూర్య,జగనన్న కుటుంబాల మధ్య ఎంతో బలమైన వ్యక్తిగత అనుబంధం, ఆత్మీయత ఉన్నాయి.. హీరో సూర్యకు జగన్ పెదనాన్న కుమారుడు (కజిన్) వై.ఎస్. అనిల్ రెడ్డి అత్యంత ఆత్మీయ మిత్రుడు, క్లాస్‌మేట్. చెన్నైలో చదువుకునే రోజుల్లో అనిల్ రెడ్డి ద్వారానే సూర్యకు జగన్ కుటుంబంతో పరిచయం ఏర్పడింది. ఆ స్నేహంతోనే సూర్య జగన్‌ను ఎంతో గౌరవంగా, ప్రేమగా “జగన్ అన్నా” అని పిలుస్తారు. దీనికి తోడు చిత్తూరు ప్రాంతంలో సూర్య తండ్రి శివ కుమార్ గారికి బంధువులు కూడా ఉన్నారు .
వై.ఎస్. రాజశేఖర రెడ్డి మరణం తర్వాత జగన్ పదేళ్ల పాటు పడిన కష్టాన్ని, ఆయన చేసిన సుదీర్ఘ పాదయాత్రను సూర్య గతంలో పలు ఇంటర్వ్యూలలో (ముఖ్యంగా ఆయన సినిమా ఈవెంట్లలో) ఎంతో గొప్పగా ప్రశంసించారు. ప్రజల నుంచి జగన్ సాధించిన అఖండ విజయం పట్ల సూర్య తన సోదర సమానమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు.
ఇటీవల చెన్నైలో జరిగిన జగన్ సోదరుడు వై.ఎస్. అనిల్ రెడ్డి కుమారుడు ,కుమార్తె వివాహ వేడుకల్లో ఈ ఆత్మీయత స్పష్టంగా కనిపించింది. ఈ పెళ్లికి హాజరైన సూర్య, కార్తిలు జగన్ దగ్గరకు స్వయంగా వెళ్లి ఎంతో ఆప్యాయంగా కౌగిలించుకుని (వైరల్ హగ్ మూమెంట్స్), ఎంతో సేపు నవ్వుతూ ముచ్చటించారు.
జగన్ కుటుంబానికి చెందిన ‘భారతీ సిమెంట్స్’



సంస్థకు సూర్య తమ్ముడు, హీరో కార్తి గతంలో బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఆ సమయంలో వచ్చిన ప్రకటనలు తెలుగు ప్రజలకు బాగా దగ్గరయ్యాయి. అంతేకాకుండా, జగన్ కుటుంబానికి చెందిన కొన్ని వ్యాపార సంస్థల్లో సూర్యకు కూడా పెట్టుబడులు ఉన్నట్లు సమాచారం. రాజకీయాలు, సినిమా రంగాలు వేరైనా, దశాబ్ద కాలంగా ఎలాంటి హంగులు లేకుండా తెరవెనుక సాగుతున్న వీరి కుటుంబాల మధ్య ఉన్న నిశ్శబ్ద స్నేహం, ఆత్మీయత నిజంగా ఎంతో ప్రత్యేకమైనవి.

మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు

గ్లోబల్ వార్త – అన్నమయ్య జిల్లా



చిన్నమండెం మండల జడ్పీటీసీగా 19,610 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన సోదరుడు భారీ మెజారిటీ తో జడ్పీటీసీగా ఎన్నిక కావడంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సోదరులిద్దరూ పరస్పరం అభినందించుకుంటూ ఆప్యాయంగా ముచ్చటించుకున్నారు. అనంతరం పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైతం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి వివిధ అంశాలపై మాట్లాడారు. తమ గ్రామాలు, ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న మంత్రి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి కొద్దిసేపు ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



రైతు ఉద్యమానికి దిక్సూచి ఎన్జీ రంగా

రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆచార్య ఎన్జీ రంగా
రైతుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం
నంద్యాల ఆర్ఏఆర్ఎస్‌లో ఘనంగా 126వ జయంతి వేడుకలు

గ్లోబల్ వార్త – నంద్యాల: రైతుల సంక్షేమం, అభ్యున్నతి కోసం విశేష కృషి చేసి ఆచార్య ఎన్జీ రంగా రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (ఆర్ఏ ఆర్ఎస్) సహ సంచాలకులు డాక్టర్ వి. జయలక్ష్మి అన్నారు. నంద్యాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం కార్యాలయంలో శనివారం ఆచార్య ఎన్జీ రంగా 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. రైతుల హక్కుల పరిరక్షణ, వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆర్థిక పురోభివృద్ధి కోసం ఆచార్య ఎన్జీ రంగా చేసిన సేవలు అమూల్యమైనవని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టడం తెలుగు వారందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటాలు, స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన కీలక పాత్ర, జాతీయ స్థాయిలో అందుకున్న పురస్కారాల గురించి విద్యార్థులకు వివరించారు. ఆచార్య ఎన్జీ రంగా జీవిత ప్రస్థానం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యలు, వారి అభ్యున్నతి కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలు, చేసిన సేవలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఆచార్య ఎన్జీ రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.



ముగిసిన భాగవత సప్తహ పఠనం

లింగాల గ్లోబల్ వార్త

లింగాల మండలం రామనూత్నపల్లి శ్రీ సీతారాముల ఆలయం లో శనివారం చివరి ముగిసిన భాగవత సప్తహ పఠనం. పఠనం అనంతరం మంత్రపుష్పం ఆలయం చుట్టూ మహిళలచే కలశ ప్రదర్శనం జరిగింది. చివరిగా భాగవత పండితులకు సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. పులివెందుల భాగవత భక్త సమాజం నిర్వ హన లో దాతల సహకారంతో దిగ్విజయ వంతంగా ముగిసిన పఠనం కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు చిన్నశివా రెడ్డి ఉపాధ్యక్షులు పాపిరెడ్డి సలహా దారులు గొందిపల్లి నారాయణరెడ్డి రంగ నాథం,గంగిరెడ్డి తొండూరు నారాయణ రెడ్డి మీడియా కన్వీనర్ బాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

దీపావళి శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ డాక్టర్శ్రీధర్ చెరుకూరి



గ్లోబల్ వార్త – కడప

కటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా హిందువులు సంప్రదాయబద్ధంగా దేశవ్యాప్తంగా దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం ఆనవాయితీ. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటింటా వెలిగించే దీపాలు, దీపాల కాంతులు శుభానికి, ఆశకు ప్రతీకలని పేర్కొన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు, సవాళ్లు ఎదురైనా నిరాశ చెందకుండా ధైర్యంగా ఎదుర్కొని, పట్టుదలతో ముందుకు సాగి విజయాన్ని సాధించాలనే గొప్ప సందేశాన్ని దీపావళి పండుగ అందిస్తుందని తెలిపారు.జిల్లా ప్రజలందరూ తమ స్థోమతకు అనుగుణంగా కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందం గా జరుపుకోవాలని సూచించారు. అయితే దీపావళి వేడుకల్లో నూనె దీపాలు, టపాసులు, నిప్పు వంటి వాటితో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని, యువత అత్యుత్సాహానికి పోకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. పండుగ ఆనందం ప్రమాదాల కారణంగా విషాదంగా మాం కుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని, నిర్లక్ష్యానికి తావివ్వకుండా సురక్షితం గా దీపావళి వేడుకలు జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఎన్నికల బరిలో అక్కాచెల్లెళ్లు.. విజయం చెల్లెలి సొంతం!

అన్నమయ్య జిల్లా, గ్లోబల్ వార్త : స్థానిక ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అన్న మయ్య జిల్లా నిమ్మనిపల్లి మండలం కొండయ్యగారిపల్లి ఎంపీటీసీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో అక్కాచెల్లెళ్లు ప్రత్యర్థులుగా బరిలో నిలవడం స్థానికంగా తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది. ఈ ఎన్నికల పోరులో అక్కపై చెల్లెలు పైచేయి సాధించారు. వైఎస్సార్సీపీ అభ్యర్థి కె. లక్ష్మమ్మ తన అక్క కె. శాంతమ్మపై 45 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు వేర్వేరు అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలవడంతో కొండయ్యగారిపల్లి ఎన్నిక అందరి దృష్టిని ఆకర్షించింది. ఓటర్లు వైసీపీ అభ్యర్థి లక్ష్మమ్మకు మద్దతు పలకడంతో ఆమె 45 ఓట్ల ఆధిక్యంతో విజయాన్ని అందుకున్నారు. ఎన్నికైన లక్ష్మమ్మకు అభినందనలు తెలియజేశారు.

గ్లోబల్ వార్త – ధర్మవరం: అనంతపురం జిల్లా ధర్మవరంలోని కాలేజ్ గ్రౌండ్ కౌంటింగ్ కేంద్రం వద్ద రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. చెన్నేకొత్తపల్లి వైసీపీ అభ్యర్థికి సంబంధించిన డిక్లరేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారులు అంద జేయలేదన్న అంశంపై ఆరా తీసేందుకు మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కౌంటింగ్ కేంద్రం లోకి వెళ్లడంతో వివాదం చెలరేగింది. వైసీపీ అభ్యర్థికి సంబంధించిన డిక్లరేషన్ పత్రం అందజేయక పోవడంపై వివరాలు తెలుసుకునేందుకు గోరంట్ల మాధవ్ కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్నారు. అక్కడ ఎన్నికల అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ పరిణా మంతో అక్కడే ఉన్న టీడీపీ ఏజెంట్లు, కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కౌంటింగ్ కేంద్రం లోకి మాజీ ఎంపీ రావడంపై టీడీపీ ఏజెంట్లు, కార్యకర్తలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆయన వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీనికి ప్రతిగా వైసీపీ ఏజెంట్లు, కార్యకర్తలు కూడా నినా దాలు చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసు కుంది. రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు, ఏజెంట్లు పోటాపోటీగా నినాదాలు



చేయడం తో కౌంటింగ్ కేంద్రం వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితి మరింత తీవ్రం కాకుండా ఎన్నికల అధికారులు, పోలీ సులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఇరువర్గాల నాయ కులు, కార్యకర్తలకు నచ్చజెప్పి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. డిక్లరేషన్ పత్రం వ్యవహారంతో ప్రారంభమైన వివాదం రెండు పార్టీల మధ్య రాజకీయ వాగ్వాదానికి దారి తీసింది. ఈ ఘటనతో ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ కౌంటింగ్ కేంద్రం వద్ద కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నాయకుడు భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పులివెందుల గ్లోబల్ వార్త

తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నియోజకవర్గ అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు నగిరిగుట్టలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్న భాస్కర్ రెడ్డికి కార్య కర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్‌ను ఆయన కట్ చేసి, అక్కడికి విచ్చేసిన నాయ కులకు, అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా కూటమి ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు భాస్కర్ రెడ్డికి పుట్టినరోజు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నిరం తరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, కార్మిక శ్రేణు ల సంక్షేమం కోసం పాటుపడుతున్న భాస్కర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవు లు అధిరోహించాలని, ఆయన ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నేతలతో పాటు భారీ సంఖ్యలో యువత, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మంచి రోజులు ప్రారంభం!

గ్లోబల్ వార్త – చీరాల

చీరాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 10 కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకుని రాజకీయ సంచలనం సృష్టించింది. డీసీసీ, పీఏసీ సభ్యుడు అమంచి కృష్ణమోహన్ గారి నాయ కత్వంలో కాంగ్రెస్ పార్టీ ఈ విజయాన్ని సాధిం చడం విశేషం.ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా పనిచేసి ఈ ఫలితాలను సా ధించాయి. అనూహ్యమైన విజయంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం నెలకొన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పుంజు కుంటోందనడానికి చీరాల ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ పెరుగుతోందని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ మరిన్ని స్థానాలు గెలుచుకునేదనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్య ర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డు కున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నామినేషన్లు వేసిన చోట్ల సైతం ఎన్నికల ప్రక్రియలో అక్ర మాలు, రిగ్గింగ్ జరిగాయనే విమర్శలు వెల్లు వెత్తాయి. ఇలాంటి పరిస్థితుల్లోనూ చీరాలలో



కాంగ్రెస్ సాధించిన 10 స్థానాలు పార్టీ బలాన్ని, కార్యకర్తల పోరాట స్ఫూర్తిని చాటుతున్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలమైన శక్తిగా ఎదిగే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అమంచి కృష్ణ మోహన్ నాయకత్వంలో చీరాలలో నమోదైన ఈ ఫలితాలు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులకు కొత్త స్ఫూర్తిని అందిస్తున్నాయి.చీరాలలో మొదలైన ఈ విజయోత్సాహం రేపటి రోజున రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ విజయాలకు నాంది కావాలని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

దీపావళి వేళ టపాసులు కాలుస్తున్నారా..? ఈ జాగ్రత్తలు తప్పనిసరి!

ప్రతిఇంటా వెలుగులు నింపే దీపావళి రానేవచ్చింది. ఈ పండుగ సందర్భంగా అన్ని వయసుల వారూ ఇష్టంగా టపాసులు కాలుస్తారు. కుటుంబం సభ్యులతో కలిసి సంతోషంగా సంబరాలు జరుపుకొంటారు. అయితే బాణసంచా నుంచి వెలువడే పొగలోని కాలుష్య కణాలు.. ఆరోగ్యానికి హాని చేస్తాయి. కళ్లపై, ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలిగిస్తాయి. ఈ టపాసుల కారణంగా అగ్నిప్రమాదాలూ జరగొచ్చు. అందుకే బాణసంచా కాలుస్తున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరం. అవి ఏంటంటే..?

దూరం.. దూరం..

టపాసులు కాలుస్తున్నప్పుడు వాటికి తగినంత దూరంలో ఉండాలి. పేలుతున్న బాణసంచాకు దగ్గరగా వెళ్లకూడదు. అలాగే పెద్దల సమక్షంలో మాత్రమే పిల్లలను టపాసులు కాల్చడానికి అనుమతించాలి.

కిటికీలు, తలుపులు మూసేయాలి

క్రాకర్ల నుంచి వెలువడే ప్రమాదకర పొగ ఇంటిలోకి రాకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి. ఇంటి తలుపులు, కిటికీలు మూసేయాలి. ఇలా చేయడం వల్ల పొగ నుంచి కాపాడుకోవచ్చు.

కళ్లను కాపాడుకోవాలి

టపాసుల పేలుస్తున్నప్పుడు కళ్లను కాపాడుకోవడం ముఖ్యం. బాణసంచా నుంచి వచ్చే పొగ నేరుగా కంటిని తాకితే.. కళ్లలో మంట, దురద, నీరు కారడం వంటి సమస్యలు వస్తాయి. అందుకే టపాసులు కాలుస్తున్నప్పుడు పొగ వచ్చే దిశలో కాకుండా మరో దిశలో నిలబడాలి. కళ్లకు అద్దాలు వాడితే ఇంకా మంచిది. కంటికి సంబంధించి ఏదైన అసౌకర్యం కలిగితే వెంటనే క్రాకర్లు పేల్చడం ఆపేయాలి. తరువాత శుభ్రమైన నీటితో కళ్లను కడగాలి. అయినా సమస్య తగ్గనట్టు అనిపిస్తే.. వైద్యుడిని సంప్రదించడం అన్ని విధాలా మేలు.


మాస్క్ ముఖ్యం

దీపావళి పండుగ రోజు సాయంత్రం బయటకు వెళ్లకపోవడమే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే కొన్నిసార్లు బయటకు వెళ్లడం అనివార్యమవుతుంది. అలాంటప్పుడు తప్పనిసరిగా ఎన్95 మాస్క్ ధరించాలి. ఇది లేకుండా బయటకు వెళ్లకూడదు.

ఇలాంటి వారు మరింత అప్రమత్తం..

శ్వాస సంబంధిత సమస్యలున్న వారు ఈ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. వీలైనంత వరకు వీరు ఇంట్లో ఉండడానికే ప్రయత్నించాలి. అవసరమైన మందులు, ఇన్‌హేలర్లను దగ్గర ఉంచుకోవాలి. వైద్యులు ఇచ్చిన సూచనలు తు.చ. తప్పకుండా పాటించాలి.

ఈ దీపావళి సంబరాల్లో ఆనందం ఎంత ముఖ్యమో ఆరోగ్యమూ అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి. అన్ని జాగ్రత్తలూ తీసుకుని పండుగను జరుపుకోవాలి. ఈ సమయంలో పిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.



బ్యాలెట్ బాక్సులో గ్రామ సమస్యల స్లిప్పులు.. పల్నాడులో ఆసక్తికర సన్నివేశం

గ్లోబల్ వార్త – పల్నాడు జిల్లా : రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఏపీలో మొత్తం 582 జడ్పీటీసీ, 7,767 ఎంపీటీసీ స్థానాలకు ఈనెల 5న పోలింగ్ జరుగగా.. ఈరోజు ఫలితాలు వెలువడనున్నాయి. అన్ని జిల్లాల్లో ఉదయం 8 గంటల నుంచే కౌంటింగ్ ప్రక్రియ మొదలైంది. ఇక పల్నాడు జిల్లాలోనూ కౌంటింగ్ షురూ అయ్యింది. ఈ క్రమంలో జిల్లాలోని సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది.కంకణాపల్లి గ్రామస్థులు తమ ఊరి సమస్యలను పేపర్‌పై రాసి బ్యాలెట్ బాక్స్‌లో వేయడం చర్చనీయాంశంగా మారింది. తమ గ్రామానికి రైల్వే అండర్ పాస్ కాకుండా ఫ్లైఓవర్ వేయాలని కంకణాపల్లి గ్రామస్థులు కోరుతున్నారు. ఓటింగ్ సమయంలో ఊరి రైల్వే బ్రిడ్జ్ సమస్యలను ఓటర్ స్లిప్‌లపై రాసి బ్యాలెట్ బాక్స్‌లో గ్రామ ప్రజలు వేశారు. ఈరోజు ఉదయం కౌంటింగ్ సందర్భంగా గ్రామస్థులు వేసిన స్లిప్‌లు బయటపడ్డాయి.

బావమరిది మెడ కొరికాడు!

గ్లోబల్ వార్త – అనంతపురం



జిల్లా యాడికిలో ఘటన ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీ తరఫున ప్రచారం చేశాడన్న కోపంతో సొంత బావమరిదిపై వైసీపీ అభ్యర్థి దాడిచేశాడు. అతడి మెడ కొరికి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటన అనంతపురం జిల్లా యాడికి మండలం రాయలచెరువులో శుక్రవారం జరిగింది. రాయలచెరువు ఎంపీటీసీ-1 స్థానానికి వైసీపీ తరఫున మాదాల జనార్దన్ బరి లో దిగారు. ఆయన బావమరిది మోటుపల్లి రవి సహా బంధువులందరూ వైసీపీకి కాకుండా, టీడీపీతరఫున విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో వారిపై జనార్దన్ అక్కసు పెంచుకున్నాడు. పోలింగ్ పూర్తయినప్పటి నుంచి పగతో రగిలిపోయాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పట్టణంలోని మెడికల్ స్టోర్ వద్ద తన బంధువుల్లో ఒకరైన మోటుపల్లి మనోహర్ కనిపించగా.. జనార్దన్ దుర్భాషలాడుతూ దాడికి ప్రయత్నించాడు. అక్కడే ఉన్న ఆయన సొంత బావమరిది మోటుపల్లి రవి అడ్డుకోవడంతో అతడిపై దాడికి దిగాడు. బావమరిది మెడ కొరికి తీవ్రంగా గాయపరిచాడు. స్థానికులు అతడిని పక్కనే ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. రవికి ఆరుకుట్లు పడ్డాయి. జనార్దన్ పారిపోయి ఒక కాంప్లెక్స్‌లో తలదాచుకున్నాడు. విషయం తెలుసుకున్న రవి బంధువులు, మద్దతుదారులు అక్కడికి వెళ్లి జనార్దన్‌ను చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు.



అనంతపురం, కర్నూలు కౌంటింగ్ కేంద్రాల్లో ఉద్రిక్తత.. పోలీసుల లాఠీచార్జి

గ్లోబల్ వార్త – అనంతపురంఅనంతపురం, కర్నూల్ జిల్లాలోని ఆలూరు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు ఉండడం వల్ల.. కౌంటింగ్ పారదర్శకంగా కొనసాగదని పలువురు నిరసనలు వ్యక్తం చేస్తు న్నారు.అనంతపురం జిల్లాలోని అనంతపురం కౌంటింగ్ హాల్ దగ్గర పోలీసులు హైఅలర్ట్ ప్రకటిం చారు. అక్కడ కౌంటింగ్ ఏజెంట్లుగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి సోదరులు ఉండడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. అలాగే ఆత్మకూరులో జెడ్పీటీసీ అభ్యర్థికి సంబంధించిన ఓట్ల లెక్కింపులో.. తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నయనతరెడ్డి కౌంటింగ్ ఏజెంట్లుగా ఉండడం ఏంటని పలువురు రాజకీయ పెద్దలు ప్రశ్నిస్తున్నారు. వీరు కౌంటింగ్ హాల్‌లో ఉంటే.. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయంటూ.. ఎమ్మెల్యే పరిటాల సునీత.. ఎస్పీ జగదీష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించగా.. ఇరువర్గాల వారు పరస్పరం దాడికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు లాఠీచార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.



ఆ వార్డుల్లో రీపోలింగ్‌కు ఆదేశించలేం

చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి హైకోర్టు స్పష్టీకరణ

గ్లోబల్ వార్త – తిరుపతి : జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి తిరుపతి రూరల్, చంద్రగిరి, పాకాల మండలాల పరిధిలోని పలు వార్డు ల్లో రీపోలింగ్ జరపేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) ఆదేశించలేమని హైకోర్టు స్పష్టంచేసింది. కౌంటింగ్ ప్రక్రియను నిలువ రించలేమని కూడా తేల్చిచెప్పారు. అభ్యంత రాలుంటే ఎన్నికల ట్రైబ్యునల్‌ను ఆశ్రయించాలని వైసీపీకి చెందిన పిటిషనర్లు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి(మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు), కోటల పద్మజ, శ్రీలేఖకు సూచించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా తిరుపతి జిల్లాలోని పైమండలాల పరిధిలోని పలు వార్డుల్లో అధికార పార్టీ వారు బూత్‌ల స్వాధీనం, రిగ్గింగ్‌కు పాల్పడ్డారని.. తమ పార్టీ ఏజెంట్లపై దాడిచేసి బెదిరించారని, సంబంధిత కేంద్రాల్లో ఎన్నికలు రద్దు చేసి రీపోలింగ్‌కు ఆదేశాలివ్వాలని పిటిషనర్లు హైకోర్టును కోరారు. దీనిపై అత్యవసర విచారణ జరపాలని విజ్ఞప్తిచేయడంతో న్యాయస్థానం శుక్రవారం ఈ వ్యాజ్యాన్ని లంచ్‌మోహన్‌గా విచారణకు స్వీకరించింది. ఆయా ఘటనలపై ఎప్పటికప్పుడు ఎస్ఈసీ, జిల్లా కలెక్టర్‌కు ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదులు చేసినప్పటికే ఎలాంటి స్పందనా లేదని వారి త రఫు న్యాయవాది తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫున న్యాయవాది ఎన్.అశ్వనీ కుమార్ వాదనలు వినిపిస్తూ.. తిరుపతి రూరల్, చంద్రగిరి, పాకాల మం డల్లాలో పోలింగ్‌లో అక్రమాలు జరిగినట్లు జిల్లా కలెక్ట ర్, అధికారుల నుంచి ఎలాంటి సమాచారమూ లేదని, ఈ నేపథ్యంలో అక్కడ రీపోలింగ్‌కు ఆదేశాలు ఇవ్వలేదన్నారుఎన్నికల ప్రక్రియపై అనుమానాలు కలిగించేలా ప్రతి అరగంటకోసారి పిటిషనర్ ఈ-మెయిల్స్ పంపించారు. కలెక్టర్ ప్రతి చోటకూ అదనపు బలగాలు, ఉన్నతాధికారులను పంపించారు. పిటిషనర్ చెబుతున్న 17 వార్డుల్లో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శనివారం ఓట్ల లెక్కింపు జరుగనుంది' అని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. తామిచ్చిన వినతిపత్రాలపై ఎస్ఈసీ ఎలాంటి ఆదేశాలూ.. ఎన్నికల సంఘం చెబుతున్న వివరాలను నమోదు చేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, ఇతర రికార్డులను భద్రపరిచేలా ఆదేశాలివ్వాలని, పోలింగ్ అక్రమాలపై తాము ఎన్నికల ట్రైబ్యునల్‌ను ఆశ్రయించేందుకు వెసులుబాటు ఇవ్వాలని కోరారు.

ఏపీ పరిషత్ ఎన్నికల సీసీటీవీ ఫుటేజ్ 60 రోజులు భద్రపరుస్తాం : ఎస్ఈసీ అనిల్ చంద్ర

గ్లోబల్ వార్త – అమరావతి



ఏపీలో పరిషత్ ఎన్నికల కౌంటింగ్ కొనసాగు తోంది. గుంటూరు నాగార్జున యూని వర్సిటీ కౌంటింగ్ కేంద్రాన్ని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా సందర్శించారు. అక్కడ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఎస్ఈసీ మీడియాతో మాట్లాడుతూ.. 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగాయని.. కొన్ని చోట్ల రీపోలింగ్ జరిగింద న్నారు. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు జరుగుతోందని తెలిపారు.స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ అంతా సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ లో ఉందని ఎస్ఈసీ వెల్లడించారు. కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌లు తెరిచార న్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీలకు వేరుగా టేబుల్స్ వేశారని తెలిపారు. కౌంటింగ్ చాలా బాగా జరుగుతోందని ఏజెంట్లు చెప్పారన్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్‌ను 60 రోజుల పాటు భద్రపరు స్తామని అన్నారు. ఏదైనా కోర్టు కేసులు ఉంటే ఇంకా ఎక్కువ రోజులు ఉంచుతామన్నారు.

కడప నగర పాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ ప్రకాష్ నగర్ ఉదయ్ కుమార్ జన్మదినం సందర్భంగా టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి (వాసన్న), ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యురాలు రెడ్డెప్ప గారి మాధవి ఆయనకు హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయ్ కుమార్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భగవంతుని ఆశీస్సులతో ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



వేముల జడ్పిటిసి స్థానంలో వైకాపా విజయం

పార్టీ శ్రేణుల సమిష్టి కృషి ఫలితమే ...నాగేళ్ల సత్య ప్రభావతమ్మ

గ్లోబల్ వార్త – వేముల



పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వేముల మండల జడ్పిటిసి ఎన్నికల్లో వైకాపా పార్టీ అభ్యర్థి నాగేళ్ల సత్యప్రభావతమ్మ విజయం సాధించారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలో హోరాహోరీగా సాగినటువంటి ఎన్నికల ప్రచారం అనంతరం ఎన్నికల నిర్వహణ సందర్భంగా అనేక అలజడులు చోటు చేసుకున్నప్పటికీ శనివారం ఉత్కంఠ భరిత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 9040 ఓట్లు నమోదు కాగా, కూటమి అభ్యర్థికి 7471 నమోద కూటమి అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మిపై 1569 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరించి డిక్లరేషన్ ఫారం అందించారు. మొత్తం మీద నియోజకవర్గ పరిధిలో వేముల మండలంలో వైకాపా తన స్థానాన్ని నిలబెట్టుకుంటూ విజయం సాధించడం పట్ల వైసీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లువిరిసి విజయోత్సవాలు నిర్వహించుకుని సత్య ప్రభావతమ్మకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్య ప్రభావతమ్మ మాట్లాడుతూ అవకాశం ఇచ్చిన అధినేత జగన్మోహన్ రెడ్డి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మరియు ఆదరించిన ప్రజానీకానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని వై.ఎస్.ఆర్. కడప జిల్లా ప్రజలందరికీ, పోలీస్ అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. గారు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.



భూ అక్రమాలపై సీఐడీ ఉక్కుపాదం..

నగరంలో ధరణి భూ రికార్డుల అక్రమాల వ్యవహారంపై సీఐడీ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసులో భాగంగా 15 ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసిన సీఐడీ అధికారులు హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్, గజ్వేల్, భువనగిరి ప్రాంతాల్లో ఏకకాలంలో విస్తృతంగా దాడులు నిర్వహించారు.ఫోరెన్సిక్ ఆడిట్‌లో కీలక ఆధారాలు.. అసలు సూత్రధారుల కోసం సీఐడీ వేట..

ధరణి భూ అక్రమాల వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు సీఐడీ అధికారులు సాంకేతిక ఆధారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇప్పటికే నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో పలు కీలక డిజిటల్ ఆధారాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ధరణి పోర్టల్‌లో భూ రికార్డులను ఎవరు మార్చారు? ఎప్పుడు మార్పులు చేశారు? ఎవరికి లబ్ధి చేకూరేలా ఈ అక్రమాలకు పాల్పడ్డారు? అనే కోణాల్లో అధికారులు ఆధారాలను విశ్లేషిస్తున్నారు. ధరణి ఆపరేటర్లు, ప్రైవేటు వ్యక్తుల పాత్రతో పాటు ఈ వ్యవహారంలో వారికి సహకరించిన ఇతర వ్యక్తుల వివరాలను కూడా సేకరిస్తున్నారు. ఇప్పటికే అరెస్టయిన నిందితుల విచారణ ద్వారా మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. భూదాన్ భూముల బై నెంబర్ల వ్యవహారంలో జరిగిన అక్రమాల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు? ఈ అక్రమాల ద్వారా ఎంతమేర భూముల రికార్డులను తారుమారు చేశారు? అనే అంశాలపై సీఐడీ దర్యాప్తు కొనసాగుతోంది. అక్రమాలకు పాల్పడిన ప్రధాన వ్యక్తులను గుర్తించి వారి పాత్రను నిర్ధారించే దిశగా అధికారులు వేట కొనసాగిస్తున్నారు.

రాప్తాడు బాలిక ఆరోగ్య పరిస్థితిపై స్పందించిన మంత్రి నారా లోకేశ్



సోషల్ మీడియా వేదికగా మంత్రి నారా లోకేశ్.. రాప్తాడు బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై స్పందించారు. బాలిక ఆరోగ్యం మెరుగవుతోందని.. ఆమె త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షిం చారు.'రాప్తాడు విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది. చిన్నారి బాగుంది. స్పృహలో ఉంది. ఈ రోజు హాయిగా కుర్చీలో కూర్చొంది. డాక్టర్లు ఆమెకు ఘన ఆహారపదార్థాలు ఇవ్వడం మొదలు పెట్టారు. ఈ రోజు ఆమె కొన్ని అడుగులు కూడా వేసింది. మరికొన్ని అడుగులు వేసేలా ఆమెను ఉత్సాహపరుస్తారని ఆశిస్తున్నా. బాలిక క్షేమం కోసం ప్రార్థనలు చేసిన అందరికీ శుభాకాంక్షలు, ధన్యవాదాలు' అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

ఎన్నికలు జరిగినా జడ్పిటిసి స్థానాల్లో వైకాపాకి మెజారిటీ ఓట్లు

రెండు జెడ్పిటిసి స్థానాల విజయం కార్యకర్తల విజయం

జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

గ్లోబల్ వార్త – పులివెందుల



పులివెందుల నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు జరిగినా నాలుగు జడ్పిటిసి స్థానాల్లో వైసీపీకే మెజారిటీ ఓట్లు లభించాయని, విపత్కర ఎదు ర్కొన్నప్పటికీ రెండు జెడ్పిటిసి స్థానాల విజయం కార్యకర్తల విజయమని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల నియో జకవర్గ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల ను పురస్కరించుకుని అధికార ప్రభుత్వం అన్ని విధాలుగా పోలీస్ వ్యవస్థను సమన్వయపరచు కుని యదేచ్ఛగా రిగ్గింగులకు పాల్పడినప్పటికీ నియోజవర్గ పరిధిలో రెండు జెడ్పిటిసి స్థానాలను వైసీపీ గెలుచుకోవడం ఆశాజనకమని, ఎన్నికల ప్రక్రియను కూటమి ప్రభుత్వం అపహాస్యం చేస్తూ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో రిగ్గింగ్ కు పాల్పడ్డారని వేంపల్లి మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఆ స్థానాన్ని వైసీపీ గెలుచుకుందని ఎంపీ అవినాష్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నియోజకవర్గ ప్రజలు మరోసారి తన అభిమానాన్ని చాటు కున్నారని ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరిగాయని నామినేషన్లు వేయ కుండా అడ్డుకున్నారని పోలింగ్ బూతుల్లోకి వైసిపి ఏజెంట్లను వెళ్లకుండా చేశారని అయి నప్పటికీ స్థానిక సంస్థ ఎన్నికలలో వైసీపీకే మెజార్టీ ఓట్లు పోల్ అయ్యాయి అన్నది నిజమని తెలియజేస్తూ విజయనందించిన కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు

సీఎం జన్మదిన వేడుకలకు 150 కోట్లు !

కొడంగల్‌లో మూడు రోజుల సంబరాలకు భారీ ఏర్పాట్లా?

గ్లోబల్ వార్త – హైదరాబాద్ : రాష్ట్రంలో రైతులు విద్యుత్ సమస్యలతో, ప్రజలు తాగునీటి ఇబ్బం దులతో సతమతమవుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల పేరుతో భారీ గా ప్రజాధనం ఖర్చు చేయబోతున్నారంటూ విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి. పుట్టినరోజు వేడుక లకు ఏకంగా రూ.150 కోట్లు ఖర్చు చేయ నున్నారనే ఆరోపణలు రాజకీయంగా చర్చనీ యాంశంగా మారాయి.నవంబర్ 8న ముఖ్య మంత్రి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ లో పుట్టినరోజు వేడుకలు జరుపుకోనున్న నేపథ్యంలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు భారీ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ మూడు రోజుల పాటు మంత్రులందరూ, ఉన్నతాధికారు లందరూ కొడంగల్ నియోజక వర్గం లోనే ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు పత్రికలు, టీవీ ఛానళ్లు, సోషల్ మీడియా వేదికల్లో విస్తృత ప్రచారానికి ఏర్పాట్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జాతీయ పత్రికలు, టీవీ ఛానళ్లలో మూడు రోజుల పాటు ప్రకటనలు ఇవ్వనున్నా రనే ప్రచా రం కూడా సాగుతోంది. ఈ ప్రచారా నికి అయ్యే ఖర్చు ఎవరు భరిస్తారు? ప్రభుత్వ నిధులు వినియోగిస్తే దానికి అనుమతులు, బడ్జెట్ వివ రాలు ఏమిటి? అనే ప్రశ్నలు తలెత్తు తున్నాయి. కొడంగల్‌లో జరిగే ముఖ్యమంత్రి సభలకు ప్రజలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులను సిద్ధం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ రవాణా వనరులను రాజకీయ లేదా వ్యక్తిగత వేడుకల కోసం వినియోగిస్తున్నారా? అలా అయితే ఆ ఖర్చును ఎవరు చెల్లిస్తారు? ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా ఎలాంటి చర్యలు తీసుకుంటు న్నారు? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పుట్టినరోజు కార్యక్ర మాల సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలో సుమారు రూ.9,053 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేయనున్నారనే వివరాలు ప్రచారంలో ఉన్నాయి. ఇందులో రూ.5,060 కోట్లు రేడియల్ రోడ్ల నిర్మాణానికి కేటాయించి నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మిగిలిన నిధులతో చిన్న రహదారులు, ఆరోగ్య కేంద్రాలు, పోలీస్ స్టేషన్ తదితర పనులతో పాటు జూ= నిధుల ద్వారా చేపట్టే కార్యక్రమాలకు శంకు స్థాపనలు చేయనున్నట్లు చెబుతున్నారు. అయితే ఈ పనులన్నింటికీ సంబంధించిన పరిపాలనా అనుమతులు, నిధుల కేటాయింపులు, టెండర్ల వివరాలు, రేడియల్ రోడ్ల అసలు ప్రయోజనం, వాటి వల్ల లబ్ధి పొందే ప్రాంతాలు, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. ముఖ్యంగా రేడియల్ రోడ్ల కోసం కేటాయించినట్లు చెబుతున్న రూ.5,060 కోట్లపై వస్తున్న ఆరోపణలకు ప్రభుత్వం సమా ధానం చెప్పాలని విమర్శకులు డిమాండ్ చేస్తు న్నారు.ఒకవైపు విద్యుత్, తాగునీరు, సాగు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడు తుంటే పుట్టినరోజు వేడుకల కోసం కోట్లాది రూపాయల ఖర్చు చేస్తున్నారనే ఆరోపణలు ప్రభుత్వ ప్రాధా న్యతలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడమే పాలకుల తొలి బాధ్యత అని, వేడుకల ఖర్చులు ప్రభుత్వ నిధుల నుంచి చేస్తున్న ట్లయితే ప్రతి రూపాయికి లెక్క చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.



సీబీఎస్ఈ 10, 12 ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 10, 12 తరగతుల బోర్డ్ ఎగ్జామ్ షెడ్యూల్‌ను సీబీఎస్ఈ విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 16 నుంచి సీబీఎస్ఈ 10, 12 తరగతుల బోర్డు పరీక్షలు జరుగుతాయని బోర్డు తెలిపింది. పదో తరగతి పరీక్షలు మార్చి 9న, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 9న ముగిసిపోతాయని వెల్లడించింది. పరీక్షల డేట్ షీట్ల కోసం విద్యార్థులు ఎఎంవ.స్రశీజ.అఅ. వెబ్‌సైట్ చూడాలని సూచించింది.

పదో తరగతి మేజర్ పేపర్ల తేదీలు..

ఫిబ్రవరి 17 – మ్యాథమేటిక్స్ స్టాండర్డ్/బేసిక్

ఫిబ్రవరి 22 – సైన్స్

ఫిబ్రవరి 26 – ఇంగ్లిష్ (కమ్యూనికేటివ్, ల్యాంగ్వేజ్ అండ్ లిటరేచర్)

మార్చి 3 – హిందీ కోర్స్ ఏ అండ్ బీ

12వ తరగతి మేజర్ పేపర్ల తేదీలుఫిబ్రవరి 16 – ఫిజిక్స్, 23న అకౌంటెన్సీ, 25న జాగ్రఫీ, 27న కెమిస్ట్రీ, మార్చి 2న సైకాలజీ, 5న ఇంగ్లిష్ ఎలెక్టివ్, ఇంగ్లిష్ కోర్, 9న మ్యాథ్స్, అప్లైడ్ మ్యాథ్స్, 13న హిందీ ఎలెక్టివ్, కోర్, 16న ఎకనామిక్స్, 19న పొలిటికల్ సైన్స్, 20న ఏఐ, 25న బయోలజీ, 27న హిస్టరీ, 30న సోషియాలజీ, 31న కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటీ, ఏప్రిల్ 1న బిజినెస్ స్టడీస్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే సీబీఎస్ఈ 10, 12వ తరగతి నమూనా పేపర్‌ను బోర్డు విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్ ఎఎంఘఘనవ-ఎఅఎ.అఅఎ.అఅ. ద్వారా ఆ పేపర్‌ను చూసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది.



'మడమ తిప్పను' అనే జగన్ తీరు మాటలకే పరిమితం : రామ్మోహన్

గ్లోబల్ వార్త – అమరావతి : మున్సిపల్ ఎన్నికల తరహాలోనే పరిషత్ ఎన్నికల్లోనూ కూటమికి ప్రజలు సంపూర్ణ మద్దతు పలికారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. 2.6 కోట్ల మంది ఓట్లేస్తే.. ఎన్నికల ప్రక్రియపై జగన్ మోహన్ రెడ్డి అనుమానాలు రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో ఈవీఎంలను తప్పుపట్టిన వైఎస్సార్సీపీ.. ఇప్పుడు బ్యాలెట్ ఫలితాలపై ఏం చెబుతుందని నిలదీశారు. ఫలితాలను వక్రీకరించడం మాని, ప్రజల్లో వ్యతిరేకతకు కారణాలపై వైఎస్సార్సీపీ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవుపలికారు.

9 వేల పైచిలుకు స్థానాలకు వైఎస్సార్సీపీ నుంచే 17 వేల నామినేషన్లు పడ్డాయని.. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయనేందుకు ఇదే నిదర్శనమని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. పట్టణాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలు కూటమి ప్రభుత్వానికే పట్టం కట్టారని అన్నారు. కడప, పులివెందుల జడ్పీటీసీ స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల భారీ విజయం ప్రజాభిప్రాయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. కేంద్ర నిధులను రాబట్టడంలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ సంక్షేమం, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం, ఉచిత ఆర్టీసీ ప్రయాణాలపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని రామ్మోహన్ తెలిపారు. ఈ స్థానిక సంస్థల ఫలితాలు కూటమి ప్రభుత్వ బాధ్యతను మరింత పెంచాయని వెల్లడించారు. ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై జగన్‌కు ఏమాత్రం గౌరవం లేదని వ్యాఖ్యానించారు. 'మడమ తిప్పను' అనే జగన్ తీరు మాటలకే పరిమితమని... చేతల్లో ఎప్పుడూ యూటర్నే అంటూ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు ఎద్దేవా చేశారు.

ముంబై ఆసుపత్రి నుంచి ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ డిశ్చార్జ్

మహారాష్ట్ర సీనియర్ రాజకీయ నాయకుడు, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు, పరిశీలన అనంతరం శనివారం ఆయనను వైద్యులు ఇంటికి పంపించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.కాగా.. పవార్‌కు నిరంతర దగ్గు, ఛాతీలో అసౌకర్యం కలగ దంతో ఇటీవల పుణేలోని రూబీ హాల్ క్లినిక్‌లో చేర్చారు. అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించి డిశ్చార్జ్ చేశారు. అయితే.. మరిన్ని వైద్య పరీక్షలు, ఆరోగ్య పరిశీలన కోసం కుటుంబ సభ్యులు ఆయన్ను ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయాన్ని ఆయన కుమార్తె, ఎంపీ సుప్రియా సూలే సోషల్ మీడియా 'ఎక్స్'లో వెల్లడించారు. అదనపు వైద్య పరీక్షల కోసమే తన తండ్రిని ఆసుపత్రిలో చేర్పించామన్న ఆమె.. ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి నుంచి పవార్ డిశ్చార్జ్



కానున్న సందర్భంగా మహారాష్ట్ర మంత్రి కదమ్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి ప్రజాజీవితంలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.



లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో కీలక వ్యక్తిగా పనిచేస్తున్న హ్యారీ బాక్సర్ అలియాస్ హరిచంద్ జాట్‌ను అమెరికాలో అరెస్టు చేశారు. శుక్రవారం రాత్రి కాలిఫోర్నియాలో అమెరికా అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ పోలీసులకు చెందిన స్పెషల్ సెల్ అండ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అందించిన సమాచారంతో అతడిని అరెస్టు చేశారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌తో అతనికి సంబంధాలు ఉన్నాయని, అమెరికా నుంచి అతను ఆపరేట్ చేస్తున్నాడని అధికారులు తెలిపారు. అలాగే బాలీవుడ్ నటులను చాలా మంది అతను సోషల్ మీడియా, ఆడియో మెసేజీలలో బెదిరించాడని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ముంబైలోని జుహు ప్రాంతంలో ఫిల్మ్‌మేకర్ రోహిత్ శెట్టి నివాసంపై జరిగిన కాల్పుల్లో తన హస్తం ఉందని బాక్సర్ ప్రకటించాడు. అలాగే, నటుడు తుషార్ కపూర్‌ను ఒక ఆడియోలో బెదిరించి రూ.5 కోట్లు డిమాండ్ చేసినట్లు కూడా అతనిపై ఆరోపణలు ఉన్నాయి. అయితే, ఆ ఆడియోలో ఉన్న గొంతు బాక్సర్‌ది కాదని అధికారులు చెప్పారు. హ్యారీ బాక్సర్ అసలు పేరు హరిచంద్ జాట్. అతనిది రాజస్థాన్‌లోని కోట్‌పుత్లి-బెహ్రోర్ జిల్లా. జైపూర్‌లో ఉన్నపుడు బాక్సింగ్ నేర్చుకున్నాడు. దీంతో అతనికి బాక్సర్ అనే పేరు వచ్చింది. అలాగే కొన్నాళ్లపాటు బాక్సింగ్ కోచ్‌గా పనిచేశాడు. వివిధ పోటీ పరీక్షలకూ ప్రిపేర్ అయ్యాడు. తర్వాత నేర ప్రపంచంలోకి ప్రవేశించాడు. అయితే అతను విదేశాలకు ఎప్పుడు వెళ్లాడో స్పష్టమైన సమాచారం లేదు. విదేశాల్లో ఉంటూనే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో కీలకంగా పనిచేస్తున్నాడు. ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్, హర్యానాలో జరిగిన వివిధ నేరాల్లో అతని హస్తం ఉంది. అలాగే కెనడాలోని కమెడియన్ కపిల్ శర్మకు చెందిన కెఫే పైనా కాల్పుల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా.. అతడిని త్వరలో భారత్‌కు తీసుకురానున్నారు.

ఏపీ పరిషత్ ఎన్నికల ఫలితాలు.. రికార్డు స్థాయిలో మెజార్టీలు

ఏపీ పరిషత్ పోరులో అభ్యర్థులు పలు భారీ మెజార్టీ విజయాలను నమోదు చేశారు. గత ఎన్నికల్లోని రికార్డులనూ బద్దలు కొట్టారు. పల్నాడు జిల్లా నకరికల్లు మండలంలో టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి డాక్టర్ నాగోతు వెంకట లక్ష్మీసరోజ 32,919 ఓట్ల మెజార్టీతో సీసీఎం అభ్యర్థిపై ఘన విజయం సాధించారు. ప్రస్తుతానికి ఇదే రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ విజయం. పల్నాడు జిల్లా పెదకూరపాడు జడ్పీటీసీ స్థానం కోసం బరిలోకి దిగిన జనసేన అభ్యర్థి పమిడిపాటి శ్రీనివాస్ రావు 30,273 ఓట్ల తేడాతో వైసీపీ అభ్యర్థిపై గెలుపొందారు. పల్నాడు జిల్లా నూచెండ్ల మండలంలో జడ్పీటీసీ స్థానం కోసం పోటీపడిన జనసేన అభ్యర్థి శింగంశెట్టి వెంకట బాల ప్రసాద్ 28,863 ఓట్ల మెజార్టీతో విజయకేతనం ఎగురవేశారు. అదే జిల్లాలోని మాచవరం మండలంలో టీడీపీ అభ్యర్థి కత్తి సరోజిని 22,882 ఓట్ల తేడాతో గెలిచారు. నంద్యాల జిల్లా డోన్ మండలంలో



టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి రేగటి లక్ష్మీవేదవతి 23,168 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి పుత్త బ్రహ్మం 21,407 ఓట్ల తేడాతో గెలుపొందారు. కడప జిల్లా వేంపల్లిలో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి బత్తల వెంకట శివమ్మ 19,203 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి 18,728 ఓట్ల తేడాతో ఎన్నికయ్యారు.



దీపావళి పండుగ ఎఫెక్ట్.. సొంతూళ్లకు 2 లక్షల మంది పయనం విమాన చార్జీలకు రెక్కలు

గ్లోబల్ వార్త – చెన్నై: దీపావళి పండుగను సొంతూర్లలో జరుపుకునేందుకు నగర వాసులు తరలి వెళ్ళారు. గురువారం ఒక్కరోజే ఏకంగా రెండు లక్షల మంది ఊర్లకు వెళ్ళారు. దీంతో ప్రభుత్వ, ప్రైవేటు బస్సులు, రైళ్ళు, విమానాలు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. దీపావళి రద్దీని క్యాష్ చేసుకునేందుకు విమానయాన సంస్థలు చార్జీలను ఏకంగా నాలుగు రెట్లు పెంచేశాయి.

దీపావళి పండుగకు సొంతూర్లకు వెళ్ళే వారి కోసం రాష్ట్ర రవాణా సంస్థ రెగ్యులర్ సర్వీసులతో పాటు ప్రత్యేక బస్సులను నడుపుతోంది. చెన్నై నగరం నుంచి వివిధ జిల్లాలకు సాధారణ రోజుల్లో నడిపే 2191రెగ్యులర్ బస్సులతో పాటు 2870 ప్రత్యేక బస్సులను నడిపేలా ప్లాన్ చేశారు. గురువారం రెగ్యులర్ సర్వీసులతో పాటు 1018 ప్రత్యేక బస్సులు కలిపి మొత్తం 3209 బస్సులను నడిపారు. ఈ బస్సుల్లో గురువారం ఒక్కరోజే ఏకంగా 1.40 లక్షల మంది ప్రయాణించారు.

ఇదిలావుండగా విమాన ప్రయాణ చార్జీలను నాలుగు రెట్లు అధికంగా వసూలు చేశారు. దీంతో ప్రయాణికులు లబోదిబోమన్నారు. మరోవైపు, ప్రయాణికులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా రవాణా శాఖామంత్రి విజయ్ తమిళన్ పార్తిబన్ కీలాంబాక్కం బస్టాండు నుంచి స్వయంగా పర్యవేక్షించారు. అలాగే, మరైమలర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులను నడిపించారు. ముఖ్యంగా రవాణా సౌకర్యం లేని గ్రామీణ ప్రాంతాల సమీపానికి బస్సులు వెళ్ళేలా తొమ్మిది సర్వీసులను నడిపారు.

ఎమ్మెల్యే విశ్రాంతి గృహంలో యువతి, యువకుడు.. విచారణకు ఆదేశం



భోపాల్: మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేకు ఊహించని షాక్ తగిలింది. భోపాల్‌లో ఎమ్మెల్యేకు కేటాయించిన విశ్రాంతి గృహంలోని ఓ గదిలో యువతి, యువకుడు అభ్యంతరకర పరిస్థితుల్లో కనిపించడంతో ఆయన ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ షాకింగ్ ఘటన మహిద్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే దినేశ్ జైన్ బాస్‌కు ఎదురైంది. దీనిపై సంబంధిత అధికారులకు ఆయన ఫిర్యాదు చేయగా.. విచారణకు ఆదేశించారు. మహిద్‌పూర్ ఎమ్మెల్యే దినేశ్ జైన్ బాస్‌కు భోపాల్ ఎమ్మెల్యేల విశ్రాంతి గృహంలోని బ్లాక్-3లో 14, 15 నంబర్ల గదులు కేటాయించారు. నవంబర్ 2న ఢిల్లీ నుంచి తిరిగొచ్చిన ఆయన మధ్యాహ్నం విశ్రాంతి గృహానికి చేరుకున్నారు. తొలుత 15వ గది తాళం అడగ్గా.. అందుబాటులో లేదని సిబ్బంది తెలిపారు. దీంతో ఆయన 14వ గది తాళం తీసుకున్నారు. అదే సమయంలో 15వ గదిలో ఓ యువతి, యువకుడు అభ్యంతరకర పరిస్థితుల్లో ఉండటాన్ని ఎమ్మెల్యే దినేశ్ గమనించారు. ఆయనను చూసిన వెంటనే వారిద్దరూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీనిపై సిబ్బందిని ఎమ్మెల్యే గట్టిగా నిలదీశారు. గదులు తనకు కేటాయించినప్పటికీ బయటి వ్యక్తులు లోపలికి ఎలా ప్రవేశించారని ప్రశ్నించారు. ఈ ఘటనపై మధ్యప్రదేశ్ అసెంబ్లీ కార్యదర్శికి ఎమ్మెల్యే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ఫిర్యాదును అసెంబ్లీ కార్యదర్శి కార్యాలయం పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పీడబ్ల్యూడీ)కి పంపించింది. ప్రస్తుతం ఈ ఘటనపై అధికారులు విచారణ చేపట్టారు. గదుల తాళాలు ఎవరి వద్ద ఉన్నాయి? యువతి, యువకుడు లోపలికి ఎలా ప్రవేశించారు? సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా ఉందా? అనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ ఎమ్మెల్యేలకు కేటాయించిన విశ్రాంతి గృహంలోనే ఇలాంటి ఘటన జరగడంతో భద్రత, గదుల నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు, ఎమ్మెల్యే కేటాయించిన గదిలో యువతి, యువకుడు కనిపించారన్న వార్త రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



వెల్లింగ్‌టన్ వేదికగా ఉత్కంఠగా సాగిన రెండో వన్డేలో 4 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై భారత్ గెలుపొందింది. ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో టాస్ ఆలస్యమైంది. దీంతో మ్యాచ్‌ను 47 ఓవర్లకు కుదించగా.. టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్.. 41 ఓవర్లలో కేవలం 134 పరుగులకే కుప్పకూలింది. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఆరంభంలో తడబడింది. పలు మార్లు వర్షం అంతరాయం కలిగించడంతో డక్ వర్త్ లూయిస్ పద్ధతిలో టీమిండియా నాలుగు పరుగుల తేడాతో కివీస్‌పై విజయం సాధించింది. 135 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఆరంభంలో తడబడింది. ఓపెనర్, కెప్టెన్ శుబ్‌మన్ గిల్ వన్డే కెరీర్‌లో తొలిసారి గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఇక వన్‌డౌన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ7 పరుగులకే నిష్క్రమించాడు. అయితే ఓపెనర్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ??కేఎల్ రాహుల్ స్కోర్ బోర్డును నిదానంగా కదిలించారు. అయితే, రోహిత్ 28 బంతుల్లో 23 పరుగులు చేసి కైలీ జెమీషన్? బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. శ్రేయస్ 30 పరుగులు చేశాడు.

ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్ (7), నమన్ ధీర్ (12) నిరాశపరచగా.. అన్నుల్ ఒక్క పరుగు చేశాడు. ఇలాంటి తరుణంలో టీమిండియా 26 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగుల వద్ద ఉన్న సమయంలో మరోసారి వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. అయితే, అప్పటికే డీఎల్ఎస్ పద్ధతి ప్రకారం టీమిండియా నిర్ణీత లక్ష్యం (109) కంటే నాలుగు పరుగులు ముందంజలో నిలిచింది. దీంతో భారత్ నాలుగు పరుగుల తేడాతో గెలుపొందినట్లు అంపైర్లు ప్రకటించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గుర్నూర్ బ్రార్ అందుకున్నాడు. ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో నిలిచింది. మొత్తంగా టీ20 సిరీస్ తరహాలోనే వన్డే సిరీస్‌లోనూ టీమిండియా తన జోరు కొనసాగిస్తోంది.



మాహీ అంకుల్ అని పిలుస్తా.. ధోనితో అనుబంధంపై బాలీవుడ్ నటి ఆసక్తికర వ్యాఖ్యలు!

భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనికి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులున్నారు. క్రికెట్ అభిమానులు అతడిని ముద్దుగా 'కెప్టెన్ కూల్' అని పిలుచుకుంటారు. సహచర ఆటగాళ్లు, సన్నిహితులు మాత్రం 'మాహీ' అని సంబోధిస్తుంటారు. అయితే బాలీవుడ్ నటి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అనుష్కా సేన్ మాత్రం ధోనిని 'మాహీ చాచూ' (మాహీ అంకుల్) అని పిలుస్తుందట. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ధోనితో తనకున్న అనుబంధం గురించి ఈ 24 ఏళ్ల నటి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 3.7 కోట్లకు పైగా ఫాలోవర్లున్న అనుష్క.. ధోనితో కలిసి 21 ప్రకటనల్లో నటించడం విశేషం.

'నేను మహేంద్ర సింగ్ ధోనిని మాహీ చాచూ అని పిలుస్తాను. దాదాపు పదేళ్ల క్రితం తొలిసారి కలిశాను. ఆయనను కలవగానే మొదటగా.. మీది రాంచీ కదా? నేను కూడా అక్కడి నుంచే వచ్చాను అని చెప్పాను. దాంతో ఆయన చాలా సంతోషించారు. నిజంగానా? అంటూ ఆశ్చర్యపోయారు. మా ఇద్దరి మధ్య తొలి సంభాషణ అదే. ఆ తర్వాత మా బంధం మరింత బలపడింది. మేమిద్దరం కలిసి 21 యాడ్‌లలో కలిసి నటించాం. ఆయన సెట్‌లోకి రాగానే 'చిక్కీ' అని పిలిచేవారు. నేను కూడా 'మాహీ చాచూ' అని పలకరించేదాన్ని. మేమిద్దరం ఏదేళ్ల పాటు కలిసి పనిచేశాం' అని అనుష్క వెల్లడించింది.



టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి మరో ప్రపంచ రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇవాళ(శనివారం)న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో అతడు 7 పరుగులకే పెవిలియన్ చేరాడు. అయినప్పటికీ న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా విరాట్ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజం ప్లేయర్, మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ రికార్డును కోహ్లీ బ్రేక్ చేశాడు. ఇప్పటి వరకు న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా పాంటింగ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. తాజాగా అతడిని అధికమించి.. విరాట్ తొలిస్థానంలో నిలిచాడు.

మ్యాచ్ విషయానికొస్తే.. వెల్లింగ్టన్ వేదికగా రెండో వన్డేలో టాస్ గెలిచి భారత్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. టీమిండియా బౌలర్ల దెబ్బకు 134 పరుగులకే (41 ఓవర్లు) కుప్పకూల్చింది. గుర్నూర్ బ్రార్ 4,అక్షర్ పటేల్, అన్షుల్ కంబోజ్, ఆకిబ్ నబీ తలో 2 వికెట్లు తీసి కివీస్ జట్టును దారుణంగా దెబ్బ కొట్టారు. న్యూజిలాండ్ తరఫున డారిల్ మిచెల్ (55) మాత్రమే అర్ధ శతకంతో రాణించాడు. స్వల్ప లక్ష్య ఛేదనలో భారత్ కూడా తడబడుతుంది. మరోసారి వర్షం పడటంతో ఆటకు అంతరాయం ఏర్పడింది. 26 ఓవర్లు ముగిసే సరికి 7 వికెట్లు కోల్పోయి 113 పరుగులు చేసింది. మరోసారి వర్షం పడటంతో ఆటకు అంతరాయం ఏర్పడింది.

మహ్మద్ షమీ రిటైర్మెంట్‌పై భావోద్వేగానికి గురైన మోర్నె మోర్కెల్

టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీ టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన సంగతి తెలిసిందే. శుక్రవారం రాత్రి సమయంలో సోషల్ మీడియా వేదికగా అతడు తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించాడు. షమీ నిర్ణయంపై టీమిండియా మాజీ క్రికెటర్లు స్పందించారు. తాజాగా భారత బౌలింగ్ కోచ్ మోర్నె మోర్కెల్ స్పందిస్తూ.. భావోద్వేగానికి గురయ్యారు. జట్టులో షమీ ప్రభావం, డ్రెస్సింగ్ రూమ్‌లో అతడు అందించిన మద్దతును ఈ సందర్భంగా మోర్కెల్ గుర్తుచేసుకున్నారు. 'నేను టీమిండియా బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన కొత్తలో షమీతో పనిచేయడం అదృష్టంగా భావించాను. అతను అద్భుతమైన నైపుణ్యాలున్న ఆటగాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో అందరితో కలిసిపోయే మంచి వ్యక్తి. భాష విషయంలోనూ అతను నాకు ఎంతో సహాయపడ్డాడు. షమీ రిటైర్మెంట్ ప్రకటించడం బాధాకరం. అయితే అతను దేశవాళీ క్రికెట్‌లో ఇంకా బౌలింగ్ చేస్తుండటం సంతోషంగా ఉంది' అని మోర్కెల్ పేర్కొన్నారు.



PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA, PRINTED AT LAKSHMI OFFSET PRINTERS, CHUTTUGUNTA, VIJAYAWADA AND PUBLISHED FROM VIJAYAWADA
D.NO. 28-2-22, II FLOOR, SHAIK MOHIDDEEN STREET, ARUNDELPET, VIJAYAWADA-520002. EDITOR DONDLAVAGU BHAVYA. PH . 08562-461571 APTEL/2025/16480